గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.వి.రామ సుబ్రమణీయన్

మరియు

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఆర్.కాంత రావు

సి.సి.సి.ఏ.నెం.77/2016

–

ఉత్తర్వు: – ( గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఆర్. కాంతరావు ద్వారా వెలువరించబడినది)

అప్పీలు అపరిష్కృతంగా ఉండగా, కక్షిదారులు రాజీపడుటకు ఉద్దేశపడినారనియు, మరియు అవగాహన పత్రమును ఈ కోర్టు పరిశీలించినదనియు, దాని ప్రకారం రూ.5,00,00,000/- (ఐదు కోట్ల రూపాయలు మాత్రమే)లకు విక్రయించుటకు కక్షిదారులు అంగీకరించినట్లు మరియు క్రయ మొత్తమును వారి మధ్య సమానంగా పంచుకొనుటకు అంగీకరించినట్లుగా, పిటిషనర్ల తరపున మరియు ప్రతివాదుల తరపున హాజరైన విద్యావంతులైన న్యాయవాదులు పేర్కొనెను.ఆస్తి కనుక విక్రయం చేయకుండునట్లయితే పేర్కొన్న ఆస్తి ఐదు వాటాలుగా విభజింపబడుటకు మరియు ఒక్కొక్క కక్షిదారుడు 1/5 వంతు వాటా పొందునని వారు తదుపరి వారు అంగీకరించినారు.షెడ్యూల్ లోని కిరాయి దారులందరు అస్తి ఖాళీ చేయించుటకు డి. ప్రభాకరరావు మరియు వి. శ్రీ దేవి. భాద్యత తీసుకొన్నారని కూడా అంగీకరించారు.

పైన చెప్పిన షరతులు మరియు ఇతర నియమములను అన్నింటిని

పొందుపర్చుచూ ఒక రాజీ దరఖాస్తు దాఖలు చేయబడినది.కోర్టు సమక్షంలో హాజరైన, కక్షిదారులకు రాజీ షరతులు చదివి వివరించబడినవి షరతులకు అంగీకరిచినారు.అందువలన, రాజీ పత్రములోని షరతులపై డిక్రీ ఉండును.ప్రతివాదులు 6 నుండి 10 ఆస్తిలో కిరాయి దారులు కనుక వారిని కేవలం నామ మాత్రపు కక్షిదారులుగా చేర్చబడినారు. వారు దావాను ఎదుర్కొన లేదు.వారిపై డిక్రీ జారీ చేయబడనందు వల్ల వారిని పరిత్యజించుట జరిగినది.

దీని ప్రకారం, అప్పీల్ పరిష్కరించబడినది.ఆక్రమంలో, ఇతర పిటిషన్లు ఏవైనా పెండింగ్ లో వున్నట్లయితే అవి ముగించబడినవి.

..................................................
వి. రామసుబ్రమణియన్, న్యాయమూర్తి

...............................................
న్యాయమూర్తి ఆర్.కాంతా రావు

తేదీ: 27-04-2016